# H - 19

# సర్వశిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016-2017

### 5వ తరగతి - గణితము

విద్యార్థి పేరు : .......................................... సమయం : 2.30 గం॥లు

క్రమ సంఖ్య : .......................................... మార్కులు : 50

| విద్యా ప్రమాణాలు | సమస్యాసాధన | కారణాలు చెప్పడం | వ్యక్తపరచడం | అనుసంధానం | ప్రాతినిధ్య పరచడం | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 25 | 10 | 5 | 5 | 5 | 50 |
| సాధించిన మార్కులు | | | | | | |
| గ్రేడు | | | | | | |

I. సమస్యాసాధన : (25 మార్కులు)

క్రింది సమస్యలను సాధించండి.

1. శ్రీధర్ నెలకు రూ. 9250లు, అతని భార్య నెలకు రూ. 7650లు సంపాదిస్తున్నారు. వారు నెలకు రూ. 12725లు ఖర్చు చేసినట్లైతే వారు చేసే పొదుపు ఎంత? 5

2. ఒక మీటరు పోచంపల్లి బట్ట ధర రూ. 194. అయిన 79 మీటర్ల బట్టకు దాదాపుగా ఎన్ని రూపాయలు ఖర్చు అవుతాయి? 2½

3. 1200 రావాలంటే 2380 నుండి ఎంత తీసివేయాలి? 2½

[Turn Over

4. ఒకట్ల స్థానం, వందల స్థానంలో ఒకే అంకె మరియు పదుల స్థానంలో '0' ఉన్నటువంటి అన్ని మూడంకెల సంఖ్యలను రాయండి. 2½

5. క్రింది ఖాళీలను పూరింపుము. 5

ఒక అట్టపెట్టెలో 10 చాక్‌పీస్ డబ్బాలు ఉంటే,

1. 2 పెట్టెలలో ఎన్ని చాక్‌పీస్‌లు ఉంటాయి? ....................
2. 4 అట్టపెట్టెలలో ఎన్ని చాక్‌పీస్‌లు ఉంటాయి ? ....................
3. 6 అట్టపెట్టెలలో ఎన్ని చాక్‌పీస్‌లు ఉంటాయి ? ....................
4. 8 అట్టపెట్టెలలో ఎన్ని చాక్‌పీస్‌లు ఉంటాయి ? ....................
5. 10 అట్టపెట్టెలలో ఎన్ని చాక్‌పీస్‌లు ఉంటాయి ? ....................

6. ఒక కోటును కుట్టడానికి ఒక దర్జీ 3 మీ.ల 10 సెం.మీ. బట్టను వాడతాడు. అలాంటి 4 కోటులను కుట్టడానికి ఎంత బట్ట అవసరం? 5

7. ఒక చతురస్రం యొక్క భుజం పొడవు 5 సెం.మీ. అయిన చతురస్రం చుట్టుకొలత ఎంత? 2½

II. కారణాలు చెప్పడం - నిరూపణ చెయ్యడం : (10 మార్కులు)

8. క్రింది గుణకారంలో తప్పును గుర్తించి, తప్పునకు కారణం వ్రాసి సరిచేయండి. 5

$$\begin{array}{r} 96 \times 87 \\ \hline 672 \\ 7680 \\ \hline 8352 \\ \hline \end{array}$$

9. ఈ క్రింది లెక్కలను పరిశీలించి ఎవరు చేసిన లెక్క సరైనదికాదు? తప్పు చేయుటకు గల కారణం రాయండి? 5

| జాన్ | కరుణ |
|---|---|
| 11 | |
| 2987 | 2987 |
| +3451 | +3451 |
| 6438 | 6338 |

III. వ్యక్తపరచడం : (5 మార్కులు)

10. 3 9 6 7ను విస్తరణ రూపంలో రాయండి. 2½

3 9 6 7 =

11. 7645లో ఎన్ని వేలు ఉన్నాయి? మిగిలినది ఎంత ? 2½

IV. అనుసంధానం : (5 మార్కులు)

12. సీతానగరం ప్రాథమిక పాఠశాలలో తరగతి వారీగా విద్యార్థుల సంఖ్య క్రింద పట్టికలో ఇవ్వబడింది.  = 5గురు విద్యార్థులు

| తరగతి | తరగతిలోని పిల్లల సంఖ్య | పిల్లల సంఖ్య |
|---|---|---|
| I |  | |
| II |  | |
| III |  | |
| IV |  | |
| V |  | |

పాఠశాలలో ఎంత మంది విద్యార్థులున్నారు? ..................

[Turn Over

V. ప్రాతినిధ్యపరచుట : (5 మార్కులు)

13. ఒక మోటారు సైకిళ్ళ కంపెనీ డీలరు ఒక వారంలో అమ్మిన మోటారు సైకిళ్ళ సంఖ్యను క్రింది విధంగా బాక్సు చార్టు ద్వారా చూపించాడు.




పై బాక్సు చార్టును పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. బుధవారం నాడు ఎన్ని మోటారు సైకిళ్ళు అమ్మినారు ? ..........................
2. ఏ రోజు తక్కువ సంఖ్యలో మోటారు సైకిళ్ళు అమ్మినారు? ఎన్ని ? ........................
3. మంగళవారం అమ్మిన మోటారు సైకిళ్ళ సంఖ్య, శనివారం అమ్మిన మోటారు సైకిళ్ళకు ఎన్ని రెట్లు ? ..........................
4. ఏ రోజున ఎక్కువ సంఖ్యలో మోటారు సైకిళ్ళు అమ్మినారు? ఎన్ని ? ........................
5. మొత్తం వారంలో అమ్మిన మోటారు సైకిళ్ళ సంఖ్య ఎంత ? ..........................